క్లుప్తంగా

ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

నిజాంపేట(మెదక్): మండలంలోని జెడ్ చెరువు తండాకు చెందిన రమావత్ రాకేశ్ కిడ్నీ సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో అతనికి ఆస్పత్రి ఖర్చుల కోసం రూ. రూ.2 లక్షల 50 వేల ఎల్‌ఓసీని మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో జెడ్ చెరువు తండా సర్పంచ్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ ఆర్డీఓగా అంబదాస్ రాజేశ్వర్



అంబదాస్ రాజేశ్వర్

మెదక్‌జోన్: మెదక్ ఆర్డీవోగా అంబదాస్ రాజేశ్వర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన నారాయణఖేడ్ నుంచి మెదక్ బదిలీపై వచ్చారు. మెదక్ ఆర్డీఓగా పనిచేసిన సాయిరాంకు పోస్టింగ్ ఇవ్వలేదు. ఈ బదిలీ ఉత్తర్వులు గత నెల వెలువడగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

కస్తూర్బా హాస్టల్‌కు సోలార్ ఫెన్సింగ్



విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): దివంగత శివ్వంపేట ఎంపీపీ అశోక్‌కుమార్‌గౌడ్ వర్ధంతి సందర్భంగా హాస్టల్‌కు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగొని శివకుమార్‌గౌడ్ ముందుకొచ్చారు. శుక్రవారం అశోక్‌గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు ఆయన సమాధి వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గిరిజన బాలికల వసతిగృహం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం శివకుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. కస్తూర్బాలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం వసతి గృహం ప్రహరి చుట్టూ అశోక్ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి, సూర్యకుమార్‌గౌడ్, మురళి, కస్తూర్బా వసతిగృహం సిబ్బంది ఉన్నారు.

ఎరువుల వాడకంపై అవగాహన

మెదక్‌జోన్: మండలంలోని స్కూల్ తండాలో శుక్రవారం భాస్వారం కరిగించే బ్యాక్టీరియాపై రైతులకు ఏఓ నాగమాధురి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ద్రావణం వాడకం ద్వారా భూమిలో ఉండే భాస్వారం నిల్వలను కరిగించి మొక్కకు అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ ప్రశాంత్, స్కూల్ తండా రైతులు పాల్గొన్నారు.

'24 గంటల విద్యుత్ సరఫరా ఉత్తిమాటే'

వెల్దుర్తి(తూప్రాన్): వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు ఉచిత విద్యుత్ ప్రకటనలు పేపర్‌కు మాత్రమే పరిమితం అయ్యాయని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మహేశ్‌రెడ్డి ఆరోపించారు. క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా సరఫరా చేస్తున్నారని అన్నారు. శుక్రవారం ఈ విషయమై సబ్‌స్టేషన్ సందర్శించి వివరాలు అడగగా, విద్యుత్ ఏఈ పొంతనలేని సమాధానాలు చెప్పారని వాపోయారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాపై లాగ్ బుక్ చూపించాలని కోరగా ఏఈ అందుకు నిరాకరించారని తెలిపారు.

దరఖాస్తుల స్వీకరణ

తూప్రాన్: పట్టణ సమీపంలోని బాలుర గురుకుల పాఠశాలలో 6, 7, 8 తరగతులకు బ్యాక్‌లాక్ సీట్లకు ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ భట్నాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు అండగా ఉంటాం

మనోహరాబాద్(తూప్రాన్): గ్రామాల్లో పని చేస్తున్న పంచాయతీ కార్మికులకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పాలాట, లింగారెడ్డిపేట్ గ్రామాల్లో గజ్వేల్ నియోజకవర్గ ఆత్మగౌరవ యాత్రలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేప్టిన దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు నర్సింహచారి, నర్సింహ, ప్రభాకర్‌గౌడ్, సంతోష్‌కుమార్, అశోక్, యాదగిరి, భాస్కర్‌రెడ్డి, భగవాన్‌రెడ్డి, గణేశ్, తదితరులున్నారు.

రేపటి నుంచి మహంకాళి ఉత్సవాలు

ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు



పట్టణంలోని మహంకాళి అమ్మవారి ఆలయం

తూప్రాన్: డివిజన్ కేంద్రంలో ఆషాఢ మాసంలో మహంకాళి జాతర ఘనంగా నిర్వహించేందుకు మున్సిపల్ ఆధ్వర్యంలో ఉజ్జయిని మహంకాళి ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సికింద్రాబాద్ బోనాల అనంతరం తూప్రాన్‌లో నిర్వహించడం ఆనవాయితీ. మెదక్ జిల్లాలోనే అత్యంత వైభవంగా తూప్రాన్‌లో బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకోడం విశేషం. దీంతో ప్రతీ సంవత్సరం వైభవంగా నిర్వహింస్తుడడంతో చుట్టుపక్కల ప్రజలు అమ్మవారికి బోనాలు సమర్పిస్తుంటారు. ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు జరుగనున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని సర్వంగా సుందరంగా విద్యుత్ దీపాలతో ఆలంకరించారు.

మూడు రోజుల పాటు ఉత్సవాలు

16న ఆదివారం ఉదయం అమ్మవారికి అభిషేకం, మధ్యాహ్నం బండ్ల బోనాలు, 17న ప్రత్యేక పూజలు, గావురంగం, 18న బౌరమ్మకు పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

తొట్టేల ఏర్పాట్లలో యువత..

అమ్మవారికి తొట్టేల సమర్పించేందుకు యువజన సంఘాల నాయకులు పోటీ పడుతున్నారు. ఇందుకోసం బ్యాండ్, పోతరాజులను సమకుర్చుకోవడంలో నిమగ్నమయ్యారు. పట్టణంలో సుమారు 10 నుంచి 20 మంది యువకులు, కుల సంఘాల ఆధ్వర్యంలో తొట్టేల సమర్పించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలీసులు డీజే సౌండ్‌ను నిషేధించడంతో బ్యాండ్ మేళాలు, మహారాష్ట్ర నుంచి, దేవత ప్రతిమలను, పోతరాజులను హైదరాబాద్ నుంచి రప్పించేందుకు ఇప్పటికే అడ్వాన్స్‌లు చెల్లించి బుక్ చేసుకున్నారు. కాగా జాతరతో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఉత్సవాలకు మండలంలోని ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రజలు అధిక సంఖ్యలో రావాలని ప్రజాప్రతినిధులు కోరారు.



ఆలయంలో కొలువుదీరిన అమ్మవారు

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



చెక్కు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత

జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత

మనోహరాబాద్(తూప్రాన్): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ క్యాంప్ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సుధాకర్, బీఆర్‌ఎస్ నాయకులు నరేందర్‌గౌడ్, స్వామి, రవి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం అందరి బాధ్యత

శివ్వంపేట(నర్సాపూర్): మొక్కల పెంపకాన్ని అందరూ బాధ్యతగా తీసుకోవాలని కేహెచ్‌ఆర్ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లూరి హన్మంత్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎదుల్లాపూర్ గ్రామంలో ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నాటిన ప్రతీ మొక్కను సంరక్షించినప్పుడే లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రఘువేంద్రబట్టచార్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ అనిత ఉన్నారు.



మొక్కలు అందజేస్తున్న హన్మంత్‌రావు



బోనాలతో భక్తులు

వైభవంగా బోనాలు

రేగోడ్(మెదక్): మండలంలోని ఆర్.ఇటిక్యాల గ్రామంలో శుక్రవారం బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు గ్రామంలో బోనాలు ఊరేగించి గ్రామదేవతలకు సమర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వినీల, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేశం, ఈశ్వరప్ప, వెంకట్రావ్, కిషన్‌రావ్ పాల్గొన్నారు.

నీటి నిల్వ లేకుండా చూసుకోవాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): వర్ష కాలం ప్రారంభమైనందున చుట్టూ పక్కల పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకుంటూ సీజనల్ వ్యాధుల నుంచి కాపాడుకోవాలని హెల్త్ సెక్రటరీ విజయ అన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని చిట్కుల్ గ్రామంలో డ్రైడే గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ.. ఇంటి పరిసరాల్లో, పాత టైర్లు, డ్రమ్ములు, డబ్బాలు, తదితర వాటిలో నీటి నిల్వ ఉంచకూడదన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సీజనల్ వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, అంగన్‌వాడీ టీచర్ శ్యామల, ఏఎన్‌ఎం పద్మావతి, ఆశ కార్యకర్తలు చంద్రకళ, మహేశ్వరీతో పాటు తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న విజయ

సకాలంలో పుస్తకాలు ఇవ్వడం లేదు

నర్సాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో సకాలంలో పుస్తకాలు ఇవ్వడం లేదని ఏబీవీపీ నర్సాపూర్ కార్యదర్శి అక్షయ్‌గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యార్థులతో పట్టణంలోని చౌరాస్తాలో మానవహారం ఏర్పాటు చేసి రాస్తారోకో చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు ఇవ్వడం లేదని, డ్రెస్సులు ఇవ్వడం లేదని స్కాలర్‌షిప్పులు ఇవ్వడం లేదన్నారు. దీంతో అనేక సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించ లేనిపక్షంలో తమ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

చంద్రయాన్- 3 ప్రయోగాన్ని వీక్షించిన విద్యార్థులు

రేగోడ్(మెదక్): ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్- 3 ప్రయోగం విజయవంతం కావాలని మోడల్ స్కూల్ విద్యార్థులు ఆకాంక్షించారు. శుక్రవారం విద్యార్థులు ప్రయోగాన్ని లైవ్ ద్వారా చూసిన విద్యార్థులు, తమకు ఇది గొప్ప అనుభూతిని, స్ఫూర్తిని కలిగించిందని చెప్పారు.

నర్సరీ పరిశీలన

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని మల్లుపల్లి గ్రామంలోని హరితహారం నర్సరీని ఎంపీపీ భాగ్యలక్ష్మి పరిశీలించారు. శుక్రవారం మండలంలోని మల్లుపల్లి గ్రామంలో నర్సరీలో మొక్కలను పరిశీలించారు. ఆమె వెంట పీఏసీఎస్ మాజీ చైర్మన్ గోపాల్‌రెడ్డి ఉన్నారు.

ప్రతీ నెలా సమావేశం

మెదక్‌జోన్: ప్రతీ నెల 16న ప్రతీ నియోజకవర్గంలో టీఫిన్ బైటాక్ అనే కార్యక్రమం నిర్వహిస్తామని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం బీజేపీ కార్యాలయంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బీజేపీ కార్యకర్తలు నాయకులు ప్రతీ నెల 16న టీటిన్ చేస్తూ పార్టీ కార్యకలాపాలతో పాటు అధికార పార్టీ వైఫల్యాలపై చర్చిస్తామని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, నందుజనార్దన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

విధి నిర్వహణకు గుర్తింపు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మన విధి మనం సక్రమంగా నిర్వహిస్తే గుర్తింపు అనేది అదే లభిస్తుందని తుప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన చిలప్‌చెడ్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన నర్సాపూర్ సీఐ షేక్‌లాల్ మదార్‌తో కలసి ఉత్తమ సేవా పథకం ఎంపికైన చిలప్‌చెడ్ ఎస్‌ఐ మహ్మద్ గౌస్‌ను అభినందించారు. ఈ సదర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. మహ్మద్‌గౌస్‌కు ఉత్తమ సేవా పథకం రావడం హర్షనీయమన్నారు.



చిలప్‌చెడ్ ఎస్‌ఐని సన్మానిస్తున్న డీఎస్పీ యాదగిరిరెడ్డి , సీఐ షేక్‌లాల్ మదార్

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు

అల్లాదుర్గం(మెదక్): శాంతి భద్రతల పరిరక్షణ కోసమే గ్రామాల్లో కమ్యూనిటీ కనెక్టవిటీ ప్రోగ్రామ్ చేపడుతున్నట్లు అల్లాదుర్గం సీఐ జార్జ్ అన్నారు. శుక్రవారం అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని మందాపూర్ గ్రామంలో జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిణి ఆదేశాల మేరకు కమ్యూనిటీ కనెక్టవిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ జార్జ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామాల్లో సంఘవిద్రోహ శక్తులు, నాన్‌బెలెబుల్ వారెంట్ ఉన్న నేరస్తులను పట్టుకుంటున్నామన్నారు. దొంగ వాహనాలు, ఎలాంటి ఆధారాలు లేకుండా ఏవైన వాహనాలు ఉంటే, రిజిస్ట్రేషన్ లేని వాహనాలు పట్టుకొని సీజ్ చేస్తామన్నారు. గ్రామంలో బైక్‌లు, 4 ఆటోలు, కారు సీజ్ చేసినట్లు చెప్పారు. గ్రామంలో 20 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు గ్రామస్తులు ముందుకు వచ్చి, రూ.లక్షా 90 వేలు ఇవ్వడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో అల్లాదుర్గం ఎస్‌ఐ ప్రవీణ్‌రెడ్డి, పెద్దశంకరంపేట ఎస్‌ఐ బాల్‌రాజ్, రేగోడ్ ఎస్‌ఐ సత్యనారాయణ, టేక్మాల్ ఎస్‌ఐ రమేశ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల వంటావార్పు



రామాయంపేటలో ఎంపీపీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు



కొల్చారంలో..



నిజాంపేటలో ..

రామాయంపేట(మెదక్): మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి ఆధ్వర్యంలో రామాయంపేట, నిజాంపేట మండలాలకు చెందిన కార్మికులు కార్యాలయం ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాలమణి మాట్లాడుతూ.. రామాయంపేట మండలంలోని కొందరు సర్పంచ్‌లు పంచాయతీ కార్మికులతో తమ ఇంటి పనులు, వ్యవసాయ పనులు చేయించుకుంటున్నారని ఆరోపించారు. అనంతరం వారు ఎంపీడీక్షకు వినతిపత్రం అందజేశారు.

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె ఎంపీడీఓ కార్యాలయం ముందు 9వ రోజు శుక్రవారం కొనసాగింది. ఇందులో భాగంగా తమ సమస్యలు పరిష్కరించాలని కార్మికులు వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. వీరికి బీజేపీ మండలాధ్యక్షుడు రవిగౌడ్ మద్దతు తెలిపారు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలో పారిశుధ్య కార్మికులు వంటావార్పు నిర్వహించారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి, పారిశుధ్య కార్మికులు కరోబార్ కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నర్సాపూర్: పట్టణంలోని ఆరవ వార్డులో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. వార్డులో మురికి కాల్వలు సరిగా లేవని, వర్షాలు కురిస్తే ఇబ్బందులు పడుతున్నామన్నారు. కరెంట్ స్తంభాల వైర్లు వదులుగా ఉన్నాయని, వాటిని సరి చేయాలని కోరినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ త్వరలో వార్డులో పర్యటించి వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం కాలనీవాసులు లాయక్ అలీ, లియాకత్ అలీ, ఇబ్రహీం, అలీబేగ్, కాసింబేగ్, జహంగీర్ తదితరులు ఎమ్మెల్యేను సన్మానించారు.



నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సన్మానిస్తున్న కాలనీవాసులు

సరైన పద్ధతులతోనే వరి భద్రం

చిలప్‌చెడ్(నర్సాపూర్): రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే వరి పంట భద్రంగా ఉండడంతో పాటు అధిక దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని జగ్గంపేట్, శీలాంపల్లి, చండూర్ గ్రామాల్లో రైతులు వరి నాటు వేసే కార్యక్రమం పరిశీలించారు. అనంతరం ఆయన రైతులకు కలుపు యాజమాన్యం, సమగ్ర పోషక యాజమాన్యం గురించి వివరించారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. వర్షాలు పడడం ఆలస్యం కావడంతో, రైతులు నారు కొనలు తుంచి, నాటు వేసుకోవాలన్నారు. తద్వారా కాండం తొలుచు పురుగు బారీ నుంచి కాపాడుకోవచ్చన్నారు. అదేవిధంగా పీఎస్‌బీ(భాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియా) వాడుకోవాలని సూచించారు. రసాయన ఎరువులు తగ్గించి పెట్టుబడి తగ్గించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భూపాల్, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు పరీక్షలు**

కొడిపల్లి(నర్సాపూర్): మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలో దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించామని ఆరోగ్య ఉప కేంద్రం డాక్టర్ శివ శంకర్ అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా శివ శంకర్ మాట్లాడుతూ.. సర్పంచ్ రాజేందర్ సమక్షంలో వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ రాధాకృష్ణ, ఏఎన్‌ఎం ప్రమీల, ఆశావర్కర్ సుశీల, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ **నులి పురుగుల నివారణ టాబ్లెట్స్ అందించాలి**

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు నులి పురుగుల మందులు అందించాలని పీహెచ్‌సీ మెడికల్ ఆఫసీర్ డాక్టర్ సాయిసింధు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎన్‌ఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ..ఈ నెల 27న నులి పురుగుల నివారణకు టాబ్లెట్స్‌ను అందించనున్నట్లు తెలిపారు. పల్లె దవాఖానా డాక్టర్లు హరీష, హృదయ్, నందిని, శిరీష, కుమారి, సీహెచ్‌ఓ యాదగిరిరావు ఉన్నారు.

◆ **ఉచిత వైద్య శిబిరం**

తూప్రాన్: మండలంలోని నర్సంపల్లి గ్రామంలో మేడ్చల్ జిల్లాలోని మెడిసిటీ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సుమారు 150 మందికి వివిధ రకాల జబ్బులకు సంబంధించి వైద్యం అందించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యనారాయణ, కార్యదర్శి స్వాతి, వార్డు సభ్యులు వైద్య సిబ్బంది డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ సౌమ్య, నర్స్ దేవి, మార్కెటింగ్ ప్రతినిధి సుధాకర్, నవీన్, రాజు పాల్గొన్నారు.

◆ **మెరుగైన వైద్యం అందించేందుకు కృషి**

నర్సాపూర్: ఆస్పత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని డాక్టర్ పావని తెలిపారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు.

◆ **సీసీ రోడ్డు పనులు ప్రారంభం**

నిజాంపేట(మెదక్): మండలంలోని తిప్పనగుల్ల గ్రామపంచాయతీ పరిధిలోని శౌకత్ పల్లి వడ్డెరి కాలనీలో శుక్రవారం ఎమ్మెల్సీ నిధులు రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్ పనులను జెడ్పీటీసీ విజయ్ కుమార్, సర్పంచ్ చంద్రవర్ధిని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజిరెడ్డి, వార్డు సభ్యురాలు మంజుల, బీఆర్‌ఎస్ నాయకులు ధర్మా నాగరాజు, యాదగిరి, జాల పోచయ్య, జీపీ స్వామి, భరత్, సూరా రాములు, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు గరుగుల శ్రీనివాస్, రాక్ ఇన్ఫ్రాటెక్ అనిరుద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ **బాధిత కుటుంబాలకు చేయూత**



శివ్వంపేట(నర్సాపూర్): వివిధ కారణాలతో ఇబ్బంది పడుతున్న బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. శుక్రవారం శివ్వంపేటకు చెందిన పంబాల సతీష్, ఎదుల్లాపూర్‌కు చెందిన రవీందర్‌రెడ్డి, పాంబండకు చెందిన దుబ్బ శివులు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. వారిని జెడ్పీటీసీ పరామర్శించి వైద్య ఖర్చుల కోసం రూ.5 వేల చొప్పున ఆర్థికసాయం చేశారు. అలాగే మండల పరిధిలోని పాంబండలోని మహేశ్, గుండ్లపల్లిని విభూతి సురేశ్, చాకలి చింటూ మృతి చెందడంతో బాధిత కుటుంబాలను పరామర్శించి రూ.5 వేల నగదుతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, శివులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

◆ **విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలి**

నిజాంపేట(మెదక్): ఈనెల 18న మెదక్ పట్టణంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఆవిష్కరణను విజయవంతం చేయాలని పద్మశాలి జిల్లా అధ్యక్షుడు జయ రాములు, బీసీ సంఘం అధ్యక్షుడు గంగారం అన్నారు. ఈ సంరదర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం పద్మశాలి సంఘ సభ్యులకు విగ్రహ ఆవిష్కరణ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘ సభ్యులు నాగరాజు, వెంకటేశం, శ్రీకాంత్, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

◆ **గ్రామసభలు**

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో గ్రామసభ ద్వారా ఉపాధిహామీ పనులకు సోషల్ ఆడిట్‌లను ఆడిటర్ మహేందర్ నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలో సర్పంచ్ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రంగాయపల్లిలో సర్పంచ్ నాగభూషణం ఆధ్వర్యంలో, గౌతోజీగూడెంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామ సభలను నిర్వహించి పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

◆ **చేగుంటలో డ్రైడే**

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలో శుక్రవారం డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకేపీ సిబ్బందితో పాటు ఎంపీటీసీ వెంకటలక్ష్మి డ్రైడేపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీసీ స్వేత, అంగన్‌వాడీ కార్యకర్త రేణుక, ఆశవర్కర్ శేఖమ్మ, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

◆ **హరితహారాన్ని లక్ష్యాన్ని చేరుకోవాలి**

పెద్దశంకరంపేట(మెదక్): హరితహార లక్ష్యాన్ని చేరుకోవాలని ఎంపీడీఓ రఫిఖ్ ఉన్నీసా అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో హరితహారంపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పంచాయితీ కార్మికుల సమ్మెతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విఠల్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీఓ సుధాకర్ తదితరులున్నారు.

◆ **సీఎం కేసీఆర్ స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలు**

చేగుంట(తూప్రాన్): సీఎం కేసీఆర్ స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి చేగుంట మండలంలోని పాఠశాలల్లో పదోతరగతి టాపర్లుగా నిలిచిన 64 మంది విద్యార్థులకు శుక్రవారం చేగుంట ఉన్నత పాఠశాలలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటలక్ష్మి హెచ్‌ఎం రమేశ్, అమర్‌శేఖర్‌రెడ్డి, లక్ష్మణ్, దేవయ్య, విద్యార్థులు తల్లిదండ్రులు, ప్రజాహిత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

◆ **పనులు వేగవంతం చేయాలి**

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల వ్యాప్తంగా 11 పాఠశాలల్లో కొనసాగుతున్న మన ఊరు - మన బడి పనులు వేగవంతం చేయాలని నోడల్ అధికారి విఠల్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని గౌతాపూర్ గ్రామంలో మన ఊరు – మన బడి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా విఠల్ మాట్లాడుతూ.. మన ఊరు - మన బడితో పాఠశాలలు మెరుగవడంతో పాటు మౌలిక వసతులు కల్పించబడతాయన్నారు. మన ఊరు - మన బడి పనులు చేసే గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరలో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మన ఊరు – మన బడి బిల్లులను జిల్లా కలెక్టర్ సకాలంలో అందేలా చూస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, విఠల్, శంకరయ్య, ఉపాధ్యాయులు రతన్, సర్వన్ పాల్గొన్నారు.

◆ **గన్యాతండాలో డిజిటల్ సర్వే**

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని గన్యాతండాలోని భూ సమస్యను పరిష్కరించడానికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిజిటల్ సర్వే చేపట్టామని సర్వేయర్ రవిప్రసాద్ అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గన్యాతండాలోని 204 సర్వే నంబర్‌లో ఉన్న పట్టా, అసైన్డ్ భూములను క్షేత్రస్థాయిలో సందర్శించి, డిజిటల్ సర్వే ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, తండావాసులు పాల్గొన్నారు.